సులభంగా

తెలుగు నేర్చుకుందాం-1

డా॥ ఎం. హరికిషన్

9441032212

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క గ చ జ ట డ త ద న ప బ

మ య ర ల వ శ ష స హ

జలం తపం జత జమ తల మగ మర

బస బలం పగ వడ వల వదనం బలపం

వరం జడ కల గడప పలక పడవ పకపక

గబగబ చకచక టపటప టకటక గజగజ

ఛ ఢ ఫ భ ఖ ఘ ఝ థ ఙ ఞ ళ

క	ఖ	గ	ఘ	ఙ
చ	ఛ	జ	ఝ	ఞ
ట	ఠ	డ	ఢ	ణ
త	థ	ద	ధ	న
ప	ఫ	బ	భ	మ
య	ర	ల	వ	
శ	ష	స	హ	
ళ	క్ష	ఱ		

చ	ఖ
డ	ఛ
క	ఢ
ప	ఘ
గ	ఠ
బ	ఝ
ట	భ
గ	థ
జ	ఫ
త	ధ

స	ళ
హ	శ
ళ	జ
ఱ	స
ఙ	ఫ
జ	ఱ
శ	ఘ
ష	ఞ
ఞ	ష
ఘ	ఙ

ఔ	ఈ
అ	ఋ
ఓ	ఏ
ఐ	ఒ
ఈ	ఔ
ఏ	అ
ఋ	ఉ
ఒ	ఐ
ఎ	ఎ
ఉ	ఓ

జత పరచండి

6

కల	జడ
వల	ఆట
జడ	కల
తల	లత
లత	ఓడ
ఆడ	వల
ఆట	ఆడ
ఓడ	తల

ఊడ	ఆశ
ఉమ	ఉమ
జయ	ఈగ
ఈత	జయ
ఆశ	ఓడ
ఈగ	ఈత
పగ	దయ
దయ	పగ

కల వల జడ తల లత ఆడ

ఆట ఓడ ఊడ ఉమ జయ ఈత

రమ దయ ఈగ పగ కథ గయ

ఆశ ఈగ ఫలం భయం కలం బలం

కలప పలక అలక అరక తడక నడక

పడవ కడవ పనస జలజ తపన తబల

జలగ నలక మరక సహజ కమల అమల

ఇవతల అవతల తలగడ గలగల చకచక

ు	ి	ా	భూమి	మాట	మాయ	లాలి

జాబు నార నిజం బాలు తాలు నది

గాజు చాట పాలు కాలు చావు చాప

చాలు చాట నూలు పాట గాలి చారు

కారు కాయ కామా కాకి తాత తారు

కానుక తామర కిటికి పులుపు తాలుకా

పిలుపు పిలక కాగడా కాకులు రూపాయ



జాలాడి పరుపు గాడిద చిలక బుడగ

బంగారం   మురుకు   మిరప   వాలుజడ   కుడుములు

ఘుమఘుమ   జామకాయ   చిరుతపులి   జాజిపూలు

సారా మంచిదికాదు. పావురము గింజలు తింటావుంది.

గాలిపటం ఎగురుతుంది. నేను బడికిపోయి చదువుకుంటాను.

పాలుతాగడం మంచి అలవాటు.   చిరుతపులి మాంసం తింటుంది.

రామచిలక అందంగా వుంటుంది. చారు ఘుమఘుమ లాడుతావుంది.

ా	ౢ	ీ	ు	ూ	నీరు నూలు నూనె

పీపా బూర మూర మూడు మీరు మీద రీలు

వీపు పీట పీక చూరు చూపు తూము

రాఖీ చీర చీటీ కీలు కూర నీలం

వకీలు కూతురు గీజరు చీపురు చీకటి

తీతువు అధిపతి నూగులు పూవులు పీనుగ

మీగడ రూపాయ లీలలు కరువు ఖురాను

శనివారం ఆదివారం సోమవారం బుధవారం

గురువారం   చింతకాయ   కూరగాయలు   కాకరకాయ

మూతిమీద మీగడ వుంది.   కాకరకాయ కూర చేదు.

ె ే ొ ో వేయి సేరు కేక రేపు డోలు

మేనమామ మోసగాడు కోటగోడ లేత ఆకు

గోరు చేప చూరు చేట చేలు చూచు చోటు

చెవి తోలు నేను పేలు జోడు జోరు రెండు

తేలు తోట నోరు పేడు పేరు పోరు మేక

మోపు రేపు రోలు తేరు జేజేలు గోలీలు

చెలిమి రేచీకటి తెరచు నోములు దేవుడు

రోకలి కేరింత పేగులు బెలూను గెలుచు

కాలేయం కోడికూత జేబుదొంగ బొరుగులు

చేప నీటిలో ఈదుతుంది. కోతి డోలు కొడుతుంది. మేక మేమే అంటుంది.

ఆదివారం బడికి సెలవు. సీతాకోక చిలుక గాలిలో ఎగురుతుంది.

జెండా పండుగరోజు పాఠశాలలో బొరుగులు, మిఠాయి పంచారు.

ై	ౌ	కౌలు	గౌను	సైగ	చౌడు	టౌను

కౌమారం బైరాగి కైకేయి కైకలూరు మైదానం

టైరు పౌను సౌరు రైతు రైక రౌతు లైను

మైలు మైకు గౌరి ఖైదీ రౌడీ తైలం చౌక

కైపు బైట వైరి శౌరి కౌగిలి సైకిలు మైసూరు

గౌతమి దైవము నౌకరు గౌరవం మైనము సైతాను

రౌడీయిజం మంచిది కాదు.

రైతును మనం పూజించాలి.

మైసూరు మావూరికి ఎంతో దూరం.

సైకిలు టైరులో గాలి పోయింది.

గౌరి వరిపైరు కోసింది. గౌతమి మైదానంలో గౌరితో ఆడుకుంటూవుంది.

చీకటిలో బైట తిరగకూడదు. అందరినీ గౌరవించాలి.

ం ః పంట వంట గంట సౌధం తొండ

మోసం శంఖం సంచి పంది నంది అందం

కంప గంప జండా బంధం హంస సంత

సంధి మంట దండ ఎండ సంత కంప

నీలం మనం జనం మందు ముంత జయం

దుఃఖం సుఖం ఖండం కుండ మంచు దూలం

బీగం సింహం బంగారం సంతోషం గంధకం

సంపద బోరింగు గౌరవం సంతకం నందనం

పంజరం పండగ సందడి సంపద కంగారు

ఎందుకు గంభీరం జంతువు సింధూరం సంబరం

బురద   బూడిద   బేరము   భద్రము   భుజము

భీముడు   భూతము   భేదము   భోజుడు   మదము

బొంగరం   దంపతులు   సంచరించు   నందవరం

జారుబండ   పౌనఃపుణ్యం   ప్రాతఃకిరణాలు   అంతఃపురం

సందడి కందెన సంపంగి కోలాటం కేతవరం

రేగిపండు సందేశము ఆందోళన పోరాటం

సెనగలు సైనికుడు కిరీటము జామకాయ

కాకిగూడు జామకాయ కాకిఈక రైలుబండి

ఆవుదూడ మైలురాయి పేదరైతు కౌరవులు

పాండవులు మానవులు దానవులు పూలదండ

వెండిచెంబు   రేగిపండు   కోడిపుంజు   చిగురాకు

తలపాగ   తేటగీతి   తోటమాలి   పాండురాజు

గణపతి సీతాదేవి ఋతువులు బీరకాయ

బెండకాయ బొంగరము యువరాజు సీమంతం

కాగితము ఎగతాళి ఐదుగురు కిరీటము

కోడెదూడ భరతుడు భోజనము రేచీకటి

వందనము వేదాంతము గోలకొండ చందనము

చిగురాకు తాంబూలము తిండిపోతు ధనియాలు

దోసకాయ నారదుడు నీలిమందు పూలబంతి

పొరపాటు పౌరుషము ఫలితము ఝుంకారం

భోజనం ఘీంకారం దాశరధి భారతదేశం

చలిచీమలు కూరగాయలు తాతపిలక పాపపలక

వరిపొలము ఎలుకబోను ఆటపాటలు రాయలసీమ

అనంతపూరు హైదరాబాదు దేవాలయము శివధనస్సు

ఏం కావాలి

ఆట కావాలా... పాట కావాలా

పాట కావాలి

పాట కావాలా... పండు కావాలా

పండు కావాలి

పండు కావాలా... కారా కావాలా

కారా కావాలి

కారా కావాలా... కోవా కావాలా

కోవా కావాలి

కోవా కావాలా... కథలు కావాలా

కథలు కావాలి.నాకు కథలే కావాలి

మామ

అందంగ ఉంటాడు మామామ

అందరికి చెందేటి మామామ

రాతిరికి చేరతాడు మామామ

రాతిరంత వెలుగుతాడు మామామ

పగులు పారిపోతాడు మామామ

పాపలను వదిలేసి మామామ

బంతిలాగ ఉంటాడు మామామ

ఎవరికీ అందడు మామామ

ఎవరో తెలుసా ఆ మామ

అతడే అతడే చందమామ

దైవం

చందమామ నాదిరా

ఆకాశం నాదిరా

వానచినుకు నాదిరా

గాలిఈల నాదిరా

జామపండు నాదిరా

తెలుగుభాష నాదిరా

తేనె పలుకు నాదిరా

పాఠశాల నాదిరా

చదువే మా దైవంరా

పాపల పలుకులు

బాగుంటాయి బాగుంటాయి

పూవుల రంగులు బాగుంటాయి

బాగుంటాయి బాగుంటాయి

ఈదే చేపలు బాగుంటాయి

బాగుంటాయి బాగుంటాయి

ఎగిరే పక్షులు బాగుంటాయి

బాగుంటాయి బాగుంటాయి

మెరిసే తారలు బాగుంటాయి

బాగుంటాయి బాగుంటాయి

పాపల పలుకులు బాగుంటాయి

టోపీలు

టోపీలండీ టోపీలు
రంగు రంగులా టోపీలు
ఎండాకాలం ఎండలనుండి
వానాకాలం వానలనుండి
కాపాడేటి టోపీలు
టోపీలండీ టోపీలు
రంగు రంగులా టోపీలు
అంతట దొరికే టోపీలు
కారుచవక ఈ టోపీలు

రంగులు

ఎరుపు ఎరుపు ఎరుపు
తామర పూవు ఎరుపు
నలుపు నలుపు నలుపు
కోకిల రూపు నలుపు
పసుపు పసుపు పసుపు
బంతిపూలు పసుపు
తెలుపు తెలుపు తెలుపు
ఆవుపాలు తెలుపు

పండు

అరటిపండు తిందామా
హాయిహాయిగా
జామపండు తిందామా
జోరుజోరుగా
మామిడిపండు తిందామా
మజామజాగా
దొరికిన పండు తిందామా
దోరదోరగా
రోజుకొకటి తిందామా
భలేభలేగా

పరుగోపరుగు

ఢమఢమ ఉరుము ఉరిమింది
జలజల వాన కురిసింది
చిటపట నీటిలో తడిసింది
గజగజమంటూ వణికింది
గబగబ ఇంటికి ఉరికింది
దబదబ తలుపులు తెరిచింది
సరసర నీటిని తుడిచింది
మంచం మీదకు చేరింది
నిండుగ ముసుగు వేసింది
హాయిగ నిదుర పోయింది

తెలుసుకో

పక్షులను చూసి తెలుసుకో
ఉదయించక ముందే లేవడం
కాకులను చూసి తెలుసుకో
కలసిమెలసి ఉండడం
చీమలను చూసి తెలుసుకో
ముందుచూపుతో బతకడం
తరువులను చూసి తెలుసుకో
పరోపకారం చేయడం
సాలీడును చూసి తెలుసుకో
గెలిచేదాకా పోరాడడం

వేసవి కానుక

మామిడి మామిడి మామిడి
మనిషికి వరమీ మామిడి
ఫలాల రాజు మామిడి
పసందైనదీ మామిడి
వేసవి కానుక మామిడి
మనసును దోచును మామిడి
కాయగ వుంటే పులుపే పులుపు
పండుగ మారితే తీపే తీపు

బంగారం

ఏడవకే ఏడవకే బంగారు పాప
అలకమాని రావే రతనాల పాప
నీ కంట నీరు నే చూడలేను
కోరినంత నీకు అందించలేను
అలకమాని మాతో ఆడుకోవాలి
అలవిగాని కోరికలు వదులుకోవాలి
మా మనసు నీవు తెలుసుకోవాలి
మంచిగ నీవు నడుచుకోవాలి
ఏడవకే ఏడవకే బంగారు పాప
అలకమాని రావే రతనాల పాప

నేను

పోలీసుని నేను
దొంగలపని పడతా
రైతుని నేను
పంటలనే పెంచుతా
లాయరుని నేను
మంచినే గెలిపించుతా
సైనికుడిని నేను
దేశమునే కాపాడుతా
రచయితని నేను
పేదలవైపు నిలబడతా

డా॥ ఎం. హరికిషన్

తెలుగు నేర్చుకుందాం-1

ఏది అందం ఏది అందం
నింగికేమో తారలు అందం
తారలకేమో వెలుగులు అందం
ఏది అందం ఏది అందం
జడకేమో పూవులు అందం
పూవులకేమో వాసన అందం
ఏది అందం ఏది అందం
ఊరికేమో పొలములు అందం
పొలములకేమో పంటలు అందం
ఏది అందం ఏది అందం
బడికేమో పాపలు అందం
పాపలకేమో చదువులు అందం.

20 రూపాయలు